# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేది.16.11.2017.**

## <u>సెల్‌ఫోన్ స్నాచింగ్‌కి పాల్పడిన ఇద్దరు జువనైల్ నిందితులలో ఒక జువనైల్ అరెస్ట్</u>

### *వారి వద్దనుండి రూ. 12 వేలు విలువ చేసే సెల్‌ఫోన్ స్వాధీనం*

ఈ మధ్య కాలంలో నగరంలో జరుగుతున్న దొంగతనాలపై ప్రత్యేక దృష్టిసారించిన నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు సిసిఎస్ పోలీసువారు దొంగతనాల నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడం పాత నేరస్తులు, జైలునుండి విడుదల అయిన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ క్రమంలో పటమట పోలీస్‌స్టేషన్ పరిధి, బెంజ్‌సర్కిల్, సమరం హాస్పటల్ రోడ్డులో అర్ధరాత్రి సమయంలో నడుచుకుంటూ వెళ్ళుతున్న ఒక యువకుని చేతులోని సెల్‌ఫోన్‌ను స్నాచింగ్ చేసిన ఇద్దరు జువనైల్ నిందితులలో ఒక నిందితుని ది.16.11.17న సిసిఎస్ పోలీసులకు అందిన పక్కా సమాచారం మేరకు అదుపులోనికి తీసుకుని, అతని వద్ద నుండి రూ.12 వేలు విలువ చేసే సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

విచారణలో..విజయవాడ ప్రసాదంపాడుకు చెందిన (18) సంవత్సరాల జువనైల్ నిందితుడు మరియు తన స్నేహితుడు టోనీ ఇద్దరు పాలిటెక్నిక్ చదువుతున్నారు వీరు చిన్న వయస్సులోనే బీరు మరియు సిగరేట్స్ త్రాగుటకు అలవాటు పడి వాటిని తీర్చుకొను నిమిత్తం దొంగతనాలను చేయాలని నిర్ణయించుకుని తద్వారా తేలికగా డబ్బులు సంపాదించవచ్చు అనుకున్నదే తడవుగా ది.19.10.2017వ తేది అర్ధరాత్రి సుమారు 1 గంట సమయంలో బెంజ్‌సర్కిల్, సమరం హాస్పటల్ రోడ్డులో అర్ధరాత్రి సమయంలో నడుచుకుంటూ వెళ్ళుతున్న ఒక యువకుని ఇద్దరు జువనైల్ నిందితులు వారికి ఉన్నటువంటి మోటారు సైకిల్‌పై ఆ యువకుని వెనుక వెళ్ళి అతని చేతులోని సెల్‌ఫోన్‌ను స్నాచింగ్ చేసి పారిపోయినారు. ఈ దొంగిలించిన సెల్‌ఫోన్‌లను ఎన్.టి.ఆర్ కాంప్లెక్స్ వద్ద అమ్ముకుని వాటిద్వారా వచ్చే నగదుతో వారి వ్యసనాలను తీర్చు కోవచ్చు అనుకున్నారు.

ఈ నేపథ్యంలో పటమట పోలీస్‌స్టేషన్‌లో బాదితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపగా సి.సి.ఎస్ పోలీసువారు పాతనేరస్తులు మరియు అనుమానిత వ్యక్తులపైన నిఘాపెట్టగా ఈ క్రమంలో ఎన్.టి.ఆర్ కాంప్లెక్స్ వద్ద దొంగిలించిన వీఓ వి-5 సెలఫోన్‌ను పైనిందితుడు అమ్ముటకు ప్రయత్నిస్తుండగా సి.సి.ఎస్ పోలీసువారికి రాబడిన సమాచారం మేరకు మొదటి ముద్దాయిని ది.16.11.17న అదుపులోకి తీసుకుని, అతని వద్దనుండి రూ.8 వేలు విలువ చేసే సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకుని జువనైన్ నిందితులను జువనైల్ హోమ్‌కు పంపడం జరిగింది రెండవ ముద్దాయి పరారిలో ఉన్నాడు.

-- xx --